“(వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు) విధించుకునే షరతులలో, (మీ) సంభోగమును ఆమోదయోగ్యం (హలాల్) చేయు షరతులు నెరవేర్చుటకు అర్హమైనవి

ఉఖబా ఇబ్న్ ఆమిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “(వివాహ సమయాన వధూవరులు ఒకరిపైనొకరు) విధించుకునే షరతులలో,
(మీ) సంభోగమును ఆమోదయోగ్యం (హలాల్) చేయు షరతులు నెరవేర్చుటకు అర్హమైనవి.
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరిస్తున్నారు: (వివాహములో) దాంపత్య జీవితం అనుభవించుటను ధర్మ సమ్మతం చేసే షరతును అన్నింటి కంటే ముందుగా నెరవేర్చవలెను. వివాహ సమయాన ‘అఖ్దున్నికాహ్’ (వివాహ కాంట్రాక్ట్) లో ఈ విధముగా కాబోయే జీవిత భాగస్వాములు షరతులను విధించుట ధర్మసమ్మతమే.

https://sunnah.global/hadeeth/te/show/6021